

ఉన్నట్టుండి మిట్టమధ్యాహ్నంవేళ— ఫలానా హాస్టల్లో అయిదో నెంబరు గది—కప్పు అణ్ణి అంగుళాలు ఎగిరి, స్థిమితపడింది.

"ప్రేమ !" అన్నాడు వెంకట్రావు అబతలాడుతూ.

"ఏదీ? ఎక్కడ?" అన్నాడు అతగాడి రూమ్మేటు శేషగిరి— పుస్తకంలోకి వంచిన తల ఎత్తకుండానే.

"ఇక్కడ" అంటూ వెంకట్రావు తన గుండె వుండేస్థానంమీద మృదువుగా కొట్టుకుని, ఎదుటివాడు చూడకపోవడంవల్ల అలిగి, అతని చేతుల్లో వున్న పుస్తకాన్ని లాగవతల పారేశాడు.

"య్యయ్య్యే" అన్నాడు శేషగిరి అవాంతరానికి ఆశ్చర్యపోతూ.

"ప్రేమరా" అన్నాడు వెంకట్రావు జాలిగా.

శేషగిరి కొయ్యబారిపోయాడు. ఆనక తేరుకుని కదలబారి, "ఏమిటీ— ప్రేమా— ఎవరికీ— నీకేనా అన్నాడు ఆలాటి చెడ్డ పని తన మిత్రుడు చెయ్యడనే సదుద్దేశంతో.

"అవును—నేనే—" అన్నాడు వెంకట్రావు తొప్పున మంచంమీద పడిపోతూ.

శేషగిరి లేచి, మంచందగ్గరకెళ్ళి— "ఎవర్ని, ఎందుకూ, ఎప్పుడూ— ఎక్కడ— ఎప్పట్నించీ—" అని కర్త కర్మ క్రియ ప్రశ్నలు వేశాడు.

వెంకట్రావు లేచి కూర్చుని— "చూపిస్తాను పద—" అంటూ మంచం దిగి, చెప్పుల్లో కాళ్ళు పెట్టి పరుగు లంకించుకున్నాడు. శేషగిరి అదే పని చేసి, వెంకట్రావుని అనుసరించి గేటు—దగ్గర కొచ్చేసరికి మరో మిత్రుడు ఎదురుపడ్డాడు.

"ఒరేయ్ పద్మనాభం!— పనిమీద వెళ్తున్నాం. నీ సైకిలూ, మరోడి సైకిలూ కొంచెం యివ్వరా" అన్నాడు శేషగిరి. పద్మనాభం—ఘొల్లున నవ్వి— "నా సైకిలా గోడవార వుంది. మరోడి సైకిలు విషయం నాకూ తెలీదు. ఆఁ! యింతకూ—పనేమిటి" అన్నాడు.

"ప్రేమ" అనేసి శేషగిరి— వెంకట్రావుతో సహా గోడవారకు పరిగెత్తాడు.

"ప్రేమా! పోన్లే పాపం" అనుకున్నాడు పద్మనాభం

గోడవార రెండు సైకిళ్ళున్నాయి. అందులో ఒకటి— తీసుకోవచ్చును— కాని, ఏది వచ్చునో— ఏది రాదో తెలీలేదు. ఇంతెందుకు— రెండూ తీసి కెళితే పోలా—అని సర్ది చెప్పుకుని, యిద్దరూ చెరోటి ఎక్కి ఛెంగున వెళ్ళిపోయారు.

* * *

ఆనక— అల్లల్లా తిరిగి, వచ్చి— ఆనంద సముద్రంలో ఓమూల కొచ్చేసరికల్లా హాస్టలు—వార్డెను కేకేసినట్టు కబురు అందింది. కబురు పుచ్చుకుని వెళ్ళేసరికల్లా— వార్డెను కోపంతో పుల్లైపోయి— విద్యార్థి అనే పదంమీద వుపన్యాసమిచ్చి—సన్యాసుల్లారా! అని తిట్టి, హాస్టల్లో వున్నవాళ్ళు—ప్రేమల్లో పడ్డానికి— పడ్డవాళ్ళు బయటికి రావడానికి వీల్లేదనీ— చేసిన తప్పు క్షమించరాదని— పైగా— ప్రేమ—తిరుగుళ్ళకోసం—హాస్టలు—వార్డెనైన తన సైకిలే తీసుకుపోవడం— క్షంతవ్యంకాదనీ— మాట్లాడ వీల్లేదని— రానున్న యిరవై నాలుగు గంటల్లో గది ఖాళీ చెయ్యాలనీ— గుక్కతిప్పుకో

49— వ పేజీ చూడండి

# లక్కీ స్టార్

8-వ పేజీ తరువాయి

కుండా చెప్పి—"స్టైకిలు భద్రంగా తెచ్చారా?" అని ప్రశ్నవేసి ఆగాడు.

"ఆ! తెచ్చాం—సార్" అన్నారు మిత్ర ద్వయం.

"ఆ — అయితే వెళ్ళండి — గదికి— కాదు. గది వెతుక్కోడానికి" అంటూ ముగించాడు ఆయన.

వెంకట్రావు ఆనంద సముద్రంలోంచి దుఃఖ సాగరంలోకి మళ్ళాడు. శేషగిరి క్షణం ఆలోచించి, ప్రేమ తప్పుకాదనీ—అది రూపాంతర—తర తర—తరతమ అనుకూలమనీ—ప్రేమమీద పాఠాలు చెప్పిన గొప్పవారు— మరీ గొప్పవారై కూర్చున్నారనీ "దేశమును ప్రేమించుమన్నా" అని ఎవరో గొప్ప కవి అన్నారనీ, "దేశమంటే మట్టికాదోయ్— దేశమంటే మనుజులోయ్" కనుక— ప్రేమించవలసి వచ్చిందనీ, చెప్పి చూశాడు.

హాస్టలు—వార్డెనుకి ఉపన్యాసం నచ్చింది. కానీ రూలు రూలే అనుకున్నాడు.

"నాయనా శేషగిరి—నువ్వు చెప్పినది పాయింటే కానీ, హాస్టలులో ప్రేమపక్షులకు తావులేదు— ఇంతకీ ప్రేమించినవాడివి నువ్వుకాదు కదా—కనుక నువ్వు ఉండవచ్చు— వెంకట్రావు వెళ్ళిపోతాడు—" అంటూ, తన శాపాన్ని ఉపసంహరించుకున్నాడు.

"తనువులు వేరైనా, మా మనసొకటే" అన్నాడు శేషగిరి చప్పున—ఏదో పాటలో లైను గుర్తొచ్చి.

"అయితే మీ యిష్టం"— అన్నారాయన.

* * *

స్నేహితులిద్దరూ— "చుట్టిచుట్టి పక్షులెల్లా— చెట్టు వెదకు రీతి—" భువిలో— గది వెదక నారంభించారు. వెతగ్గా— ఓ చిన్న గది దొరికింది. ఇంటాయనకి పెళ్ళీడుకి రావలసిన చిన్న ఆడపిల్ల వుండడంవల్ల— సంశయించి— ఇవ్వనని తెగేసి చెప్పాడు.

"హరి" అంటూ మళ్ళా తిరగడం ప్రారంభించారు. తిరగ్గా తిరగ్గా— ఆడబోయిన తీర్థం— ఎదురైనట్టు, వెదకబోయిన తీగ కాలికి తగిలినట్టూ అసలు హీరోయిను యింట్లోనే ఒక గది ఖాళీగా వుంది—కానీ, యిస్తారో లేదో ఓ భగవంతుడా— ఇవే నా శత నమస్కారాలు అని దేవుడికి మొక్కుకుని, సాహసించి, లోపలకు అడుగుపెట్టాడు.

"ఎవరదీ?—ఏం కావాలి?" అందో కంఠం.—

మిత్ర ద్వయం—మాట వచ్చినవైపు చూశారు. ఎవరు— యింకెవరు— బామ్మగారు— శేషగిరి బుర్ర చురుగ్గా పనిచేసింది. వెంటనే— "నమస్కారం బామ్మగారూ" అన్నాడు. వెంకట్రావూ— అదే పని చేశాడు.

బామ్మగారు బహు సంబరపడుతూ— ముసుగు సవరించుకొని, "ఏం—నాయనా— ఏం కావాలి?" అంది.

వెంకట్రావు శేషగిరిని చిన్నగా గిల్లాడు.

శేషగిరి పరిసరాలు కలయజూసి, గొంతు శృతి చేసుకుని— "ఏంలేదండి — మాకు ఒక చిన్న గది కావలసి తిరుగుతున్నాం — బోలెడు గదులు దొరుకుతున్నాయనుకోండి; కానీ స్టూడెంటు కుర్రాళ్ళ నిరసన ఉండడం అంటే— మా వాడికి గిట్టదు. అందుకని వాళ్ళమ్మగారు మీ పేరు చెప్పి, మిమ్మల్ని అడగమన్నారు" అన్నాడు తెగించి, సాహసించి.

"వాళ్ళమ్మగారా—నే నెలా తెలుసు నాయనా ఆవిడకి" అంది బామ్మగారు సంభ్రమాశ్చర్యాలతో.

వెంకట్రావు ఏడుపు ముఖం పెట్టాడు. శేషగిరి బుర్ర గోక్కున్నాడు. గమ్మున ఓ అయిడియా వచ్చింది.

"మరి—అప్పుడోనాడు మీరు బస్సులో ఏదో ఊర్నుంచి వస్తుండగా —, వాళ్ళమ్మగారు — మీ పక్కన కూర్చున్నారట— అందుకని అప్పుడు మీ మంచితనం గ్రహించి, మాతో చెప్పారు— యిప్పటికీ అంటూనే ఉంటారు. ఆ బామ్మగారి పంచన పడిఉన్నా మీకు మంచిదే అవటాఅని" అంటూ ఆవిడ—ముఖం తనిఖీ ప్రారంభించాడు.

బామ్మగారు తడిసిన శనగల బస్తాలా ఉబ్బిపోయి "అయ్యుంటుంది — నేనే మర్చిపోయాను. మీఅమ్మగారు—ఎర్రగాఉంటారు—అచ్చు నీ పోలికే కదూ" అంది ఆలోచిస్తున్నట్టు పోజుపెట్టి.

"మరే—" అన్నాడు వెంకట్రావు కాకపోయినా.

ఆనక బామ్మగారు గది చూపించి, తన కొడుకును ఒప్పించి, అదేమంటే—'మా— మనవాళ్ళేరా అబ్బాయ్'అని నచ్చచెప్పి — గది యిచ్చేలా చేసింది. అద్దెమాత్రం— ముప్ఫై రూపాయలు— బుద్ధిగా ఉంటే, ఇద్దరు ఉండొచ్చని ఎడ్వాన్సు ఇస్తే, గది ఖాయం అవుతుందనీ చెప్పింది. వెంకట్రావు ముందువెనుకలు చూడకుండా ఎడ్వాన్సిచ్చేశాడు.

"అవతలెల్లుండి— శనివారం— చాలా మంచిది. దుర్ముహూర్తం పోయాక— చేరవచ్చు" అంది ఆవిడ తృప్తిగా

"వస్తామండీ బామ్మగారూ— నమస్కారం" అంటూ స్నేహితులిద్దరూ గదికి చేరారు.

* * *

వెంకట్రావుతోపాటు గదిలోఉండి సుఖపడదామని ఉబలాటపడి, శేషగిరి సమ్మతం కోసం తండ్రికి ఉత్తరం రాశాడు. తిరుగు టపాలో— అలాటి పనులు చెయ్యడానికి వీల్లేదని, బయట ఉండడానికి కుదరదని, పిచ్చివేషాలు వెయ్యద్దనీ, ప్రస్తుతం డబ్బులేక (చార్జీలకు) ఊరుకున్నట్టూ, లేకపోతే తనే వచ్చి — డొక్కచీల్చిఉండేవాణ్ణనీ— ఈ ఉత్తరమే తను వచ్చి— డొక్కచీరినంత— ఊహించుకోవాల్సిందనీ — ఇక్కడ అంతా క్షేమమనీ— నీ క్షేమ సమాచారాలు తెలపమనీ—మ॥ లు॥ స॥ అమ్మగారు కులాసా అనీ—శేషగిరి—తండ్రిదగ్గర్నుంచి జాబు వచ్చింది.

జాబు పుచ్చుకుని — శేషగిరి గదికి వెళ్ళేసరికల్లా గదిలో మరో వ్యక్తి కాళ్ళు బారండాలు జాపుకుని కూర్చుని— గుప్పున సిగరెట్టు కాలుస్తున్నాడు. శేషగిరిని చూస్తూనే — "ఎవరు— ఏం కావాలి?" అన్నాడు.

శేషగిరికి కోపంవచ్చి— "నువ్వెవడ్రా" అన్నాడు.

"ఆయ్" అన్నాడావ్యక్తి.

"నువ్వే ఆయ్" అన్నాడు శేషగిరి.

ఇద్దరూ ఛవ్— అంటే ఛప్పమనుకున్నారు.— కొట్లాట— కొట్లాటగా మారే సరిహద్దువీధికి వచ్చేసరికల్లా— పెరట్లో స్నానం చేస్తున్న వెంకట్రావు పరుగున వచ్చి—"ఇతను— నా రూమ్మేటు రాజేశ్వర్రావు— పిచ్చేశ్వర్రావుగారి మేనల్లుడు" అంటూ పరిచయంచేశాడు.


## కలం స్నేహితులు

ఉత్తమ వినోదవిజ్ఞాన కాలక్షేపంకోసం, విభిన్న మనస్తత్వాలు తెలుసుకొనుటకు, ప్రవాసాంధ్రుల పరిచయంకోసం, దేశ దేశాలలో నివసించే గొప్ప ఆదర్శాలు, సంఘీభావముగల యువతీ యువకుల స్నేహసంపాదనకోసం, 1959 నుండి దిగ్విజయంగా నడుపబడుచున్న ఈ సుహృద్భావసంస్థ సభ్యులు కండి. వెంటనే ప్రాస్పెక్టస్ కోసం 15 న. పై. స్టాంపు(లు) పంపండి.

'అభ్యుదయ కలం స్నేహితుల సంఘం',
గవ్వేరు వీధి, విశాఖపట్నం—1.



**20 రోజులకు మాత్రము**



తగ్గింపు ధరలు. కాశ్మీర్ బ్యూటీ చేనేత చీరలు. ఒక్కొక్కటి ధర రు 7/50. 2 చీరలు రు 14. 3 చీరలు రు. 20. ఒకే తడవ 3 చీరలు కొనువారికి పోస్టేజీ, ప్యాకింగు ఉచితం.

**బహుమతులు :–** 2 చీరలు కొనువారికి ఒక జత ఇయర్ టాప్స్. 3 చీరలు కొనువారికి ఒక బ్లవుజ్, ఒక జత ఇయర్ టాప్స్. మీ ఆర్డరును వెంటనే పంపండి. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

THE ROYAL STORES (APM)
**Post Box No. 1774, Delhi-6.**





కిషోర్ సాహు గారి గొప్పహిందీ నవలకు

తెలుగు అనువాదం

## తెర వెనుక

అనువాదం : బాలశౌరి రెడ్డి

**వెల : రు. 5/-**

దొరకు చోటు:


**శ్రీ పబ్లికేషన్స్,**
**పోస్టు బాక్సు 2356,**
**మదరాసు - 24.**

ప్రతివారం ఆంధ్రదేశమంతటా లక్షలమంది ఆంధ్ర సచిత్ర వారపత్రికను చదివి ఆనందిస్తూ ఉంటారు. మీ స్థానిక ఏజెంటు ద్వారా చందాదారులయితే మీ కాపీ మీకు వారం వారం నిశ్చయంగా చేరగలదు.


# రుజువైన పామాలివ్ పద్ధతితో మీ శిరోజాలను సౌందర్యవంతం చేసుకొనండి



పామాలివ్ పెర్‌ఫ్యూమ్డ్ కోకొనెట్ హెయిర్ ఆయిల్...




మీ జుత్తును పోషిస్తుంది. నిడుపైన, ఒత్తుగావున్న జుత్తు పామాలివ్‌తో సహజంగా అనురుతుంది. మనోహరమైన మూడు సువాసనలతో దొరుకుతుంది — గులాబి, లెవెండర్, మల్లె.




పామాలివ్ కోకొనెట్ ఆయిలు షాంపూ...

ప్రఖ్యాత పద్ధతితో ప్రశస్తమైన కొబ్బరి నూనెతో ప్రత్యేకంగా తయారు చేసినది. దీనిని ఉపయోగిస్తే జుత్తుకు కొత్త అందం చేకూరుతుంది. పామాలివ్ యొక్క అపారమైన, పరిపోషక నురగ మీ జుత్తును, తలమీది చర్మాన్ని చక్కగా పరిశుభ్రపరుస్తుంది. మీ జుత్తు కుసుమ కోమలంగా, ఆరోగ్యంగా పెరుగుతుంది.

అధునాతన భారతీయనారులు శిరోజసౌందర్యం కోసం పామాలివ్ ఎంచుకొంటారు

PCH-60.I.TEL.


# లక్కీ స్టార్

“గ్యాటన్లా” అంటూ రాజేశ్వర్రావు సెల్యూట్ కొట్టాడు.

శేషగిరి—సెల్యూ కొట్టించి, అయినా నమస్కారం చేసి, “ఒరే, వెంకట్రావూ— చిన్న మాట” అని పెరట్లోకి దారితీశాడు. ఆనక “ఇదేం పనిరా— కొత్తగా వచ్చిన వారిని నమ్మవచ్చా?—తీరా ఎటుతిరిగి ఎటొచ్చినా—నువ్వెంకదా— నీతి చంద్రిక బాగా చదవలేదా?— సరి— చూసి చూసి, హైస్కూలు పిల్లని ప్రేమించడం— ఓ తప్పూ — కొత్తవాడికి తావివ్వడం మరో తప్పూ—ఏ—ఏ కాలేజీ—పిల్లో అయితే కళ్ళ ఎదురుగా ఉండునా—” అంటూ వాపోయాడు.

“ఎబ్బే— అతను చాలా బుద్ధిమంతుడురా— పైగా యింటిగలాయనకి బాగా తెలిసినవాడట— ఆయనే జేర్చాడు. ఎలా మరి!” అన్నాడు వెంకట్రావు.

“సరే— అఘోరించు” అంటూ శేషగిరి తన నివాసానికి పోయాడు.

* * *

వెంకట్రావు యింటివారమ్మాయిమీద ఒక కన్ను ఉంచి, మరో కన్ను కాపలా పెట్టి తన పనులు చూసుకోసాగాడు. రాజేశ్వర్రావు మాత్రం ఆ జోలికి పోకుండా తన గొడవ తను చూసుకునేవాడల్లా— ఒకనాడు తనకు గొడవ లేకపోయేసరికి యింటి పట్టునే ఉన్నాడు. ఆనాడు యింటివారమ్మాయి మీనాక్షి— స్కూలునుంచి పెందరాళే యింటికివచ్చి—పుస్తకాలింట్లో పడేసి, తల్లికి సాయం చేద్దామనే ఉద్దేశ్యంతో— బిందెడు నీళ్ళకోసం బావి దగ్గరకొచ్చి— నీళ్ళు తోడ నారంభించింది.


ఏదో పనిచేసుకుంటున్న రాజేశ్వర్రావు 'డిసెప్స్ షాట్'తో ఆమెకేసి చూశాడు. ఆహా! ఏమి అందం అనుకున్నాడు. బిందె పట్టుకుని, రెండో చేత్తో—పరికిణీ కుచ్చిళ్ళ వయ్యారంగా పట్టుకుని, వెళుతున్న ఆమెను చూసి, యిన్నాళ్ళు— ప్రేమించకుండా ఉన్నందుకు మధనపడ్డాడు. గోడకు వేళ్ళాడుతున్న దేవుడి పటంకి నమస్కరించి చెంపలు వాయించుకున్నాడు. అదేనాటి సాయంత్రంనుంచి, ఒక కన్ను ఆమెమీద ఉంచి, రివాజుగా మరో కన్ను కావలా పెట్టాడు.

ఇలా చాలా రోజులు జరిగేసరికి, ఓనాడు కావలా కన్నూ, కన్నూ కలుసుకున్నాయి. అయ్ ! అంటే అయ్— అనుకున్నాయి.

ఆనాడు— కాలేజీనుంచి త్వరగా వచ్చిన రాజేశ్వర్రావు తన 'ప్రేమలతను' తుంచి, పోగులు పోగులుగా మీనాక్షి ముందు పోసి, చొక్కా జాపి, ప్రేమభిక్ష నర్థించాడు. ఆ పిల్ల—అంత ప్రేమ రాసిని ఎన్నడూ చూడనందువల్ల ఆ పోగును చూసి మురిసిపోయింది. రాజేశ్వర్రావు తన జీవిత లక్ష్యాలలో మొట్టమొదటిది ఆమెను వివాహం చేసుకోడం అని విశదీకరించి, ప్రేమకానుకగా— పొద్దున్న కొని అట్టేపెట్టిన— సూపప్పుజీళ్ళు ఆమెకు ఇచ్చి — 'తిను తిన'ంటూ కూర్చున్నాడు.

కాలేజీనుంచి అప్పుడే వస్తున్న వెంకట్రావు ఆ దృశ్యాన్ని చూసి భారీఎత్తున మండిపడ్డాడు. ఈలోగా రాజేశ్వర్రావు జీళ్ళు అయిపోవడంవల్లా— ప్రేమపాఠం తొందరగా ఆగడంవల్లా 'టా—టా' లు చెప్పి వెళ్ళిపోయాడు. చెట్టు చాటునున్న వెంకట్రావు ఇవతలకు వచ్చి, తను దాచిన బాదంపప్పులు

ఆయుధాల కొరకు
ఆభరణాలను ఇవ్వండి




**హ్యూలెట్స్ మిక్చర్**
**వాడి వెంటనే విముక్తి పొందండి**

మీ వృత్తి కూర్చున్నచోటునుండి కదలనవసరం లేనిది, కాయకష్టం లేనిది అయితే మీరు తరచు జీర్ణశక్తి కోల్పోయి బాధపడతారు. ఎందుకలా బాధపడాలి? హ్యూలెట్స్ మిక్చర్ వెంటనే శాశ్వతమైన నివారణ నిస్తుంది. అది జీర్ణకోశం లోపలి భాగమున సురక్షితమైన పూతగా నేర్పడి అందలి చిరాకు కల్గించు ఆమ్లసారములను నిస్సారముచేసి ఆహారము సక్రమంగా జీర్ణమగుటకు తోడ్పడును.

*హ్యూలెట్స్ మిక్స్చర్ పిల్లల జీర్ణాశయ బాధలకు కూడా చక్కగా పనిచేస్తుంది. అధికంగా విరేచనాలవుతుంటే నల్లమందు చేర్చిన హ్యూలెట్స్ మిక్స్చర్‌ను తీసుకోండి.*

హ్యూలెట్స్ మిక్స్చర్ జీర్ణశక్తికి తోడ్పడును.




సి.జె. హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
86/A నైనియప్ప నాయకన్ వీధి, మద్రాసు-3

JWT-CJH-1928


## లక్కీ స్టార్

"బాగా చెప్పారు—ఎందుకు రారు? ఈ ఊళ్ళో మీరు మావాడికో సంబంధం చూడండి—వచ్చి ఉంటారు" అనేశాడు శేషగిరి సాహసించి.

మరి కాస్సేపలాగే కూర్చుని ఆనక "వెళ్ళొస్తాం బామ్మగారూ, దయుంచండి" అంటూ చేతులు జోడించి నమస్కరించి, నిష్క్రమించారు.

ఆనాటి రాత్రి—భోజనానంతరం బామ్మగారు కొడుకునీ, కోడల్నీ పిలిచి, సభ చేసి, అమ్మడి పెళ్ళి విషయం చర్చించింది.

"సరే, చూద్దాం—అబ్బాయిని తలిదండ్రులు ఒప్పుకోవాలికదా; నాకు, అతను—ఆ రాజేశ్వరరావు నచ్చాడు" అన్నాడు ఇంటిగలాయన రామభద్రంగారు.

బామ్మగారు మండిపడింది.

"—ఛీఛీ అదేం తెలివిరా—ఆ వెంకట్రావు చూడు; ఎంత బుద్ధిమంతుడో—చక్కగా ఒంచిన తల ఎత్తడు—నోట్లో నాలిక లేదు కుర్రనాగమ్మకి; పైగా ఒక్కగా ఒక్కడేట—వెనకా ముందూ లేరట—బోలెడు ఆస్తి ఉందట కూడా" అంటూ బుగ్గలు నొక్కుకుంది.

ఇంటావిడకి కూడా అందులో కొన్ని పాయింట్లు నచ్చాయి. కూతురు సుఖపడుతుందన్న మాటకి సంబరపడింది. రామభద్రంగారు తల తాటించి, అట్టే ఊరుకున్నారు.

* * *

విషయం పాకంలో పడిందని గ్రహించిన శేషగిరి—వెంకట్రావుచేత శలవు పెట్టించి వాళ్ళ ఊరు పంపించేశాడు. ఆ మర్నాడు బామ్మగారి దగ్గరకెళ్ళి "నమస్కారమండి—మావాడికి ఏదో మంచి సంబంధం ఉందంటే చూడడానికి వెళ్ళాడు. ఈ వేసంగుల్లో వాడి పెళ్ళి జరగాలని వాళ్ళవాళ్ళ పట్టు—" అంటూ తెలియజేశాడు.

బామ్మగారు ముక్కున వేలేసుకుని మరీ ఆశ్చర్యపోయింది. మనస్తత్వం కనిపెట్టిన శేషగిరి "వస్తానండి" అంటూ జారుకున్నాడు.

విషయం చెయ్యిజారి పోతోందని గ్రహించిన రాజేశ్వరరావు—తను ఫలానా అమ్మాయిని పెళ్ళి చేసుకో దల్చుకున్నట్టు—తన తండ్రికి ఉత్తరం ద్వారా తెలియజేశాడు.

తిరుగు—టపాలో ఆ ఉత్తరం—మరో ఉత్తరాన్ని పంపింది. అందులో రాజేశ్వరరావు తండ్రి—"కొడుకు" చేసే పని మంచిదికాదనీ—అలాటివి కుదరవనీ,చచ్చిపోయే పద్ధతిలో—ఎడ్రసు జేబులో ఉంచుకుని చావవలసిందనీ—శవం చేరితే చాలని హెచ్చరించాడు. అదేనాటి సాయంత్రం—అతని మేనమామ పరుగున వచ్చి గోల ప్రారంభించాడు:

"ఓరి నీ యిల్లు బంగారం కానూ—మన అమ్మడు ఉండగా, యివేం బుద్ధులురా—అది చిన్నప్పటినుంచీ నీ పెళ్ళాం అనుకున్నారురా—అసలు నీదికాదు తప్పు—ఏడాయింటాయన?—ఆయన్నే అడుగుతా" అన్నాడు.

శేషగిరి యిదంతా విని, పరుగున వెళ్ళి యింటాయన్ని పిల్చుకువచ్చి హాజరుపరిచాడు. ఇద్దరూ ఘంటాయించుకున్నారు.

"నా పిల్లని మీవాడి కిస్తానని ఎవడన్నాడు?—మీవాడే నా కాళ్ళా వేళ్ళా పడ్డాడు. పెద్దంత్రం గింత్రంలేదూ" అంటూ గాండ్రించాడు.

మువ్వేంతంటే మువ్వేంతనుకున్నారు.

"నేను అయిదడుగుల అరంగుళాలు పొడవు" అని రాజేశ్వర్రావు—మాచయ్య తెలియజేశాడు.

"అయితే అప్పచ్చు—నా గదికొచ్చి గెంతులు వేస్తే—ఎవ రూరుకుంటారు ?— గది ఖాళీ చెయ్యండి"అంటూ హుకుం జారీచేసి సర్రున బయటికి వెళ్లిపోయాడు.

ఆ రాత్రికి వెంకట్రావు తల్లిని వెంటబెట్టుకుని మరీ వచ్చాడు. బామ్మగారు ఆశ్చర్యపోయి తనతోబాటు బస్సులో చూసినట్టు గుర్తుందని ఉద్ఘాటించింది. వెంకట్రావు—తల్లి నవ్వు ఆపుకుని—"మరేనండి" అంది—కాకపోయినా.

నేపథ్యంలో వెంకట్రావు మహదానందంతో గంతులు వేశాడు. శేషగిరిని పువ్వుల్తో పూజ చేశాడు. వెంకట్రావు—తల్లికి అమ్మడు నచ్చింది. అబ్బాయి ఇంటిదగ్గర హెచ్చరించడంవల్ల ఆవిడ మారు మాట్లాడకుండా ఒప్పేసుకుంది.

"రాగల వేసంగుల్లో—ఆ మూడు ముళ్లూ పడేలా నిశ్చయించండి" అని పరస్పరం చెప్పుకున్నారు. ఆ మర్నాడూ, రెండోనాడూ ఉండి, మూడోనాడు ఆవిడ వెళ్లిపోతూ శేషగిరిని పిలిచి, "వాణ్ణి కాస్త బుద్ధిగా చదువుకోమని చెప్పి—చదివేలా—హెచ్చరిస్తూ ఉండు నాయినా—" అని చెప్పి "నే వెళ్తానురా—జాగ్రత్తగా చదువుకో—" అంటూ రైలెక్కింది.

"అలాగేనమ్మా. నాన్నగారికి నమస్కారాలు చెప్పు" అన్నాడు వెంకట్రావు.

కొడుకు ఘనతకు ఆవిడ మురిసిపోయింది.

* * *

"కోర్కె తీడేర—ఈ రేయీ—నా కోర్కె" అని పాడుకుంటూ వెంకట్రావు రింగున ఎగురుకుంటూ గదికి వచ్చేసరికల్లా—పండు వెన్నెల్లో మల్లెపందిరి కింద నిలబడ్డ మీనాక్షి సిగ్గుతో ఇదైపోయి—పైటచెంగు మూడొంతులు తినేసింది.

"పావనంబాయె నా జన్మ" అని మరో పాట పాడుతూ వెంకట్రావు మెలికలు తిరిగిపోయాడు. పెరట్లోకి వచ్చిన బామ్మగారు తన పంతం నెగ్గినందుకు మురిసిపోయింది.

ఆనక వాళ్లిద్దరికీ పెళ్లయిపోయింది. ★

# న్యూఢిల్లీ లేఖ

7—వ పేజీ తరువాయి

నీలవల్ల తిరిగి జాగృతం కావటం అసంభవం. ఈ చైతన్యం ఇలా తుప్పుమందీ అంటే అందుకు కారణం, చైతన్యానికి తగినట్లు కేంద్రప్రభుత్వం తాను ప్రబోధించిన అధిక్రమ, పొదుపుఅనే వాటిని అనేవాటిని తూచా తప్పకుండా అసలు జరుపుతున్నాననే విశ్వాసాన్ని ప్రజల్లో కల్గించుకోలేకపోవటమే. ఇప్పటికే అర్ధశతానికి పైనవున్న తమ మంత్రిమండలిని కాస్త తగ్గించటమే ప్రధానమంత్రి నసేమీ వీల్లేదని పొమ్మన్నారు. బ్రిటిషు ప్రభుత్వకాలంలో కార్యనిర్వాహక వర్గసలహాదారులకు ఒక్కక్కరికి ఒక్క అంతరంగిక కార్యదర్శి ఉంటే ఇప్పుడు ఆఖరికి మన ఉపమంత్రులక్కూడా ఒక్కొక్కళ్లకు అరడజనుమంది ఉంటున్నారు.

మన ప్రధానమంత్రి కనీసం వారిని కొక్కటిగా ఏర్పాటేతున్న పౌరసన్మాన సభలలో పాల్గొంటున్నారు. పెద్దవాళ్ళకు, అర్థికవిధానమన్నా, పొదుపన్నా ఇంత లక్ష్యంఉంటే మామూలు బసవయ్యల్ని మనం ఏమనగలం. వాళ్ళ రక్షణ ప్రయత్నాలకు మదుపు పెట్టినంతగా మన నాయకులు పొదుపుచేయటంలేదు మరి !

* * *

'విమానరక్ష' అనేది మన ప్రజలను ఇంకా వేధిస్తూనేవుంది. భారతదేశం రమ్మంటేనే విమాన నిపుణుల సంఘం మనదేశంవచ్చినట్లు అమెరికా రాయబారి ధృవపరిచారు. క్రితంనెల చివరివారంలో ఇక్కడ ఒకచోట ప్రొఫెసర్ గాల్ బ్రెత్ ప్రసంగం విషయం ఇది :

"లోగడ కొద్దివారాలుగా మీ సైనిక ప్రవీణులతో ఆనందంగా పరస్పర సహకారాలతో పనిచేసే అవకాశం మాకుకల్గింది. అయితే వాళ్ళడగనివేవీ మేం ఇవ్వటంలేదు. పైగా మీ రడిగినవాటిని వింతవరకు



ఇరాక్‌లో సైనిక విప్లవానంతరం బాగ్దాద్‌లోని రేడియో సంగీత మందిరంలో విప్లవ నాయకుల తుపాకి గుండ్లకు గురి అయి అసువులుబాసిన ప్రధాని కాశిం.


నెలకు రు. 300/- సంపాదించండి
ఎలెక్ట్రిక్ రేడియో గైడ్
ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ కోర్సు, రేడియో రిపేరింగ్, రేడియో మెకానిజం,హోవైరింగ్,వగైరానేర్చి డబ్బు సంపాదించండి.తక్కువ మొత్తంలోరేడియో, ట్రాన్సిస్టర్ తయారు చేయుటం నేర్చుకొనండి. ఎలెక్ట్రిసిటీ, రేడియో పనులు నేర్చుటకు ఉత్తమ గైడ్.1000 చిత్రములుగల పుస్తకం రు.7-50. పోస్టేజిరు.2/-. సెక్అట్లాస్(అమెరికన్ప్రచురణ) 325 చిత్రములు రు. 5/-, పోస్టేజి రు. 1/-.
RADIO HOUSE (A. T. 77)
Mamubhanja, Aligarh.

పండిత డి. గోపాలాచార్యులవారి
అరుణ
స్త్రీల ఆరోగ్యసౌభాగ్యాలకు
ఆయుర్వేదాశ్రమం ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసు-17

డాక్టర్ వృత్తి చేయండి



విరామకాలంలో ఇంటిలో పోస్టల్ ట్యూషన్ద్వారా హోమియోపతి చదివి, గవర్నమెంటు రిజిష్టర్డు కాలేజీద్వారా డిప్లొమా పొందండి.
ప్రాస్పెక్టస్ ఉచితం. వెంటనే వ్రాయండి.
Indian Homoeopathic College,
(APW), JULLUNDUR CITY

RATNAM'S N-OIL
(పై పూతకు మాత్రమే)
అంగ నరములు బలహీనత చెంది, చిన్నదైనచో తిరిగి యధాప్రకారం అయి పూర్తి సౌఖ్యమనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి గలది. 1 సీసా రూ. 10/—లు. వి.పి. 1-4-0. కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జంటు గుణమునకు రూ. 25-0-0 లు.
డాక్టర్ రత్నం సన్స్, (Estd 1904)
మలకపేట బిల్డింగ్స్, ఆజంపూరా మార్కెట్వద్ద,
హైదరాబాద్ 24 (ఆంధ్రప్రదేశ్)